TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 89 | 09 శుక్రవారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

ఏపీ పోర్టులకు మద్దతు ఇవ్వాలని చంద్రబాబు కోరారు



- కంద్ర నౌకాయాన శాఖ మంత్రి సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీలో సముద్ర ఆధారిత ఆర్థిక కార్యకలాపాలకు సహకరించాలని విజ్ఞప్తి
- మూలపేట, దుగరాజపట్నం పోర్టుల అభివృద్ధిపై కీలక చర్చ
- పోర్టుల అనుబంధ రంగాలతో ఉపాధి కల్పన పెరుగుతుందని వివరణ

సీఎం అయ్యాక నన్ను స్టింగ్ ఆపరేషన్‌తో ఇరికించే ప్రయత్నం.. డీకే శివకుమార్

సంచలన ఆరోపణలు

- తన వద్ద ఫొటోలు, పత్రాలు ఉన్నాయని వెల్లడి
- పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు ప్రకటన
- స్టింగ్ వెనుక ఉన్నవారు ఎవరో తెలుసన్న సీఎం
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- తనతో పాటు మరికొందరిపై స్టింగ్స్ జరుగుతున్నాయని ఆరోపణ



కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సంచలన ఆరోపణలు చేశారు. తాను సీఎం అయిన తర్వాత తనను స్టింగ్ ఆపరేషన్‌లో ఇరికించేందుకు ప్రయత్నం జరిగిందని చెప్పారు. దీనికి సంబంధించిన ఫొటోలు, పత్రాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారో తనకు తెలుసని అన్నారు.ఢిల్లీలో గురువారం మీడియాతో మాట్లాడిన శివ కుమార్.. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత కొందరు వ్యక్తులు తనను కలిశారని చెప్పారు. వారెవరో, ఎవరి కోసం వచ్చారో తనకు తెలుసన్నారు. ...మిగతా 2 లో...

ఆ నలుగురికి కచ్చితంగా

శిక్ష పడుతుంది..!

- మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్ ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారన్న రాహుల్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని విపక్షాల డిమాండ్
- మూడో రోజుకు చేరిన ఇండియా కూటమి నిరసనలు
- వారికి శిక్ష తప్పదని, ఇది తన హామీ అని వ్యాఖ్య
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవనున్న విపక్ష ఎంపీలు



కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి ఢిల్లీలో చేపట్టిన నిరసనలు మూడో రోజుకు చేరుకున్నాయి. గురువారం సైతం విపక్ష ఎంపీలు తమ ఆందోళనను కొనసాగించారు. ...మిగతా 2 లో...



నాపై పోటీ చేసి గెలువు: కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్

- ఖైరతాబాద్ బరిలో దిగాలని కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్
- ఉప ఎన్నిక తమ ప్రభుత్వ పాలనకు రెఫరెండం అని వ్యాఖ్య
- ఇండియా కూటమి 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో కీలక వ్యాఖ్యలు

ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ బహిరంగ సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో తనపై పోటీ చేసి గెలవాలని, ఈ పోరులో తాడోపేడో తేల్చుకుందామని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఇండియా కూటమి చేపట్టిన 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో దానం పాల్గొన్నారు.

...మిగతా 2 లో...



'బిల్డ్ ఏపీ' తమ నినాదమన్న సీఎం చంద్రబాబు..

దేశ ప్రగతిలో ఏపీ కీలకమన్న పీయూష్ గోయల్

'బిల్డ్ ఏపీ' నినాదంతో ముందుకు వెళుతున్నామని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు

ఢిల్లీలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న సీఎం, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

ఒప్పందాలను వాస్తవ పెట్టుబడులుగా మార్చడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి

ఏపీ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చిన పీయూష్ గోయల్

గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి భారీ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని వెల్లడి

'బిల్డ్ ఏపీ' నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో దేశంలోనే అగ్రగామి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఢిల్లీ వేదికగా జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సు-2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, భవిష్యత్ కార్యాచరణను పారిశ్రామికవేత్తలకు వివరించారు. గత 28 నెలల్లో రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని చంద్రబాబు తెలిపారు. కేవలం అవగాహన ఒప్పందాల (ఎంఓయూ)కే పరిమితం కాకుండా, వాటిని వాస్తవ పెట్టుబడులుగా మార్చేందుకు పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ వంటి బిగ్గజ సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా పర్సాటు చేస్తున్న ఎస్క్రో ఖాతాను నవంబరు 12, 13 తేదీల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. పెట్టుబడులకు అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేశామని, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పరిశ్రమలకు అన్ని అనుమతులు వేగంగా అందిస్తున్నామని తెలిపారు. వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు నదుల అనుసంధానం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నీటి కొరత తీర్చవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా, రాష్ట్రాన్ని సౌత్‌ఈస్ట్ ఏషియాకు గేట్‌వేగా మార్చడమే ధ్యేయమన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 110 గిగావాట్లకు ఒప్పందాలు కుదిరాయని, ప్రత్యేక ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. దుగరాజపట్నం, మచిలీపట్నంలో షిప్ బిల్డింగ్ కేంద్రాలు, తిరుపతి, కొప్పర్తిలలో ఎలక్ట్రానిక్స్, డ్రోన్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పాలనలో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని, అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయమని, పోలవరం, అమరావతి నిర్మాణానికి అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రగతిలో ఏపీది కీలక పాత్ర: పీయూష్ గోయల్ ఈ కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, భారత అభివృద్ధి ప్రస్థానంలో ఆంధ్రప్రదేశ్‌ది చారిత్రక పాత్ర అని కొనియాడారు. శాతవాహనుల కాలం నుంచే ఆంధ్ర ప్రాంతం నౌకా వాణిజ్యానికి ప్రసిద్ధి అని గుర్తుచేశారు. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "టీమ్ ఇండియా"గా కలిసి పనిచేస్తున్నాయని, కేంద్రం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఏపీ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోందని అన్నారు. 'ఆత్మనిర్భరత, ఆత్మవిశ్వాస్, ఆత్మరక్ష' అనే విధానాలతో దేశం ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.



మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం: ప్రధాని మోదీ

- దేశంలోని ప్రతీ జిల్లాకు 5జీ సేవలు విస్తరించాయన్న మోదీ
- మొబైల్ ఇంటర్నెట్ వేగం 2022తో పోలిస్తే 10 రెట్లు పెరిగిందని వెల్లడి
- డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతిక అంతరాలను తగ్గించామన్న ప్రధాని
- కోవిడ్ సమయంలో డిజిటల్ వ్యవస్థ దేశాన్ని నడిపించిందని వ్యాఖ్య

భారత టెలికాం రంగం కేవలం నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో మొబైల్ కనెక్టివిటీ ఒక కీలక శక్తిగా ఆవిర్భవించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నేడు ఢిల్లీలో ప్రారంభమైన 10వ 'ఇండియా మొబైల్ కాంగ్రెస్' (ఐఎంసీ) 2026 సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ...మిగతా 2 లో...

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై సీపీ సజ్జనార్ ఆగ్రహం..

కారణమిదే..!

- తన ఫొటోను మార్ఫ్ చేశారంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌పై సజ్జనార్ అసంతృప్తి
- సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫొటో ఏఐ సృష్టించిన ఫేక్ అని స్పష్టీకరణ
- ఈ విషయాన్ని గమనించాలంటూ నటుడు ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేసిన వైనం



జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల తీరుపై పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ఫొటోను మార్ఫింగ్ చేసి, ఒక ఫేక్ చిత్రాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ విషయాన్ని నేరుగా నటుడు జూనియర్ ఎన్టీఆర్ దృష్టికి తీసుకెళ్తూ ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతాను ట్యాగ్ చేయడం గమనార్హం.

...మిగతా 2 లో...

బెంగాల్, బీహార్ తర్వాత తెలంగాణను

టార్గెట్ చేస్తున్నారు...

- మోదీ ప్రభుత్వంపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తీవ్ర ఆరోపణలు
- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై 92 లక్షల ఓట్లు తొలగించాయని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం



తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై ఏకంగా 92 లక్షల ఓట్లను తొలగించాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉండటానికి మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ప్రజలు ఇప్పటికైనా మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మహేశ్ గౌడ్ మండిపడ్డారు.

రైతులకు బేడీలా?: కాంగ్రెస్ ప్రభుత్వంపై

హరీశ్ రావు ఆగ్రహం

- జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు
- ప్రభుత్వ చర్యపై తీవ్రంగా మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్ రావు
- ఇది ప్రజా పాలన కాదు, ప్రజా పీడన అంటూ విమర్శలు



పంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' ఖాతా వేదికగా స్పందించారు. ...మిగతా 2 లో...

TGTEL/26/A5513
వార్తదీపిక

గాల్లో ఉండగా పిడుగు.. దెబ్బతిన్న ఇండిగో విమానం ముక్కు

పాట్నా నుంచి లక్నో వెళ్తున్న ఇండిగో విమానంపై పిడుగుపాటు

17,000 అడుగుల ఎత్తులో ఘటన

విమానంలోని 110 మంది ప్రయాణికులు, సిబ్బంది సురక్షితం

ఘటనపై డీజీసీఏ విచారణకు ఆదేశం

పాట్నా నుంచి లక్నో వెళ్తున్న ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. 104 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో ప్రయాణిస్తున్న విమానం గాల్లో ఉండగా పిడుగు తాకింది. ఈ ఘటనలో విమానం ముందు భాగం దెబ్బతిన్నప్పటికీ, పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఇండిగోకు చెందిన 6ఇ 625 విమానం బుధవారం పాట్నా నుంచి లక్నో బయల్దేరింది. విమానం 17,000 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్నప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. పిడుగుపాటు ధాటికి విమానం ముందు భాగంలో ఉండే రాడోమ్ (నోస్ కోన్) దెబ్బతింది. అయినప్పటికీ, పైలట్ విమానాన్ని లక్నోలోని చౌధరి చరణ్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశాడు. షెడ్యూల్ సమయం కంటే 8 నిమిషాల ముందే ల్యాండ్ కావడం గమనార్హం. ఈ ఘటనపై ఇండిగో సంస్థ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రతికూల వాతావరణం, వడగళ్ల వాన కారణంగానే విమానం రాడోమ్ దెబ్బతిన్నట్లు తెలిపింది. ప్రయాణికులందరూ తమ గమ్యస్థానంలో సురక్షితంగా దిగారని, ఈ విషయంపై సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించినట్లు పేర్కొంది. ఈ ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విచారణ ప్రారంభించింది.ప్రస్తుతం దెబ్బతిన్న విమానాన్ని గ్రౌండ్ చేశారు. అవసరమైన మరమ్మతులు పూర్తి చేసి, రెగ్యులేటరీ అధికారుల నుంచి క్లియరెన్స్ పొందిన తర్వాతే విమానం తిరిగి సేవలు ప్రారంభిస్తుందని ఇండిగో స్పష్టం చేసింది.



భారత్‌లో ఉగ్రవాదులు స్టార్‌లింక్ వాడుతున్నారన్నది అబద్ధం: ఎలాన్ మస్క్

ఇండియాపై స్టార్‌లింక్ సిగ్నల్స్ యాక్టివ్‌గా లేవని స్పష్టీకరణ

మణిపుర్ సరిహద్దుల్లో టెర్మినల్స్ దొరికాయన్న వార్తల నేపథ్యంలో ప్రకటన

దేశంలో 20 గేట్‌వే సైట్లు ఏర్పాటు చేశామన్న స్పేస్‌ఎక్స్

సేవలు ప్రారంభించేందుకు అనుమతుల కోసం ఎదురుచూస్తున్నామని వెల్లడి

భారత్‌లో ఉగ్రవాద లేదా తిరుగుబాటు సంస్థలు తమ స్టార్‌లింక్ సేవలను వినియోగిస్తున్నాయన్న వార్తలను స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. “భారత్‌లో స్టార్‌లింక్ సిగ్నల్స్ ప్రస్తుతం నిలిపివేయబడ్డాయి (స్విచ్ ఆఫ్). కాబట్టి, ఎవరైనా ఏ కారణం చేతనైనా వాటిని వినియోగించారనే వార్తల్లో వాస్తవం లేదు” అని ఆయన సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’లో పేర్కొన్నారు.ఇటీవల మణిపూర్–మయన్మార్ సరిహద్దు ప్రాంతాల్లోని తిరుగుబాటు గ్రూపుల నుండి భారత భద్రతా దళాలు స్టార్‌లింక్ టెర్మినళ్లను స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలోనే మస్క్ స్పందించారు. అయితే, ఒక నిర్దిష్ట ప్రాంతంలో శాటిలైట్ సిగ్నల్స్ అందుబాటులో లేనప్పుడు, కేవలం టెర్మినల్స్ ఉన్నంత మాత్రాన ఇంటర్నెట్ సేవలను పొందడం సాంకేతికంగా సాధ్యం కాదని నిపుణులు విశ్లేషిస్తున్నారు.మరోవైపు, అక్టోబర్ 7న జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ 2026)లో స్పేస్‌ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ లారెన్ డ్రేయర్ మాట్లాడారు. భారత భద్రతా నిబంధనలకు అనుగుణంగా దేశంలో ఇప్పటికే 20 గేట్‌వే సైట్లను ఏర్పాటు చేశామని, వినియోగదారుల డేటా దేశ సరిహద్దులు దాటకుండా కఠిన చర్యలు తీసుకున్నామని ఆమె వెల్లడించారు. ప్రభుత్వం నుంచి అవసరమైన టెలికాం అనుమతులు, స్పెక్ట్రమ్ కేటాయింపులు పూర్తయితే వాణిజ్య సేవలను ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.దేశంలో ఇప్పటికీ దాదాపు 11,000 గ్రామాలకు 4జీ కవరేజీ లేదని, కొండ ప్రాంతాలు, అత్యంత మారుమూల ప్రాంతాలకు హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించడంలో స్టార్‌లింక్ కీలక పాత్ర పోషిస్తుందని స్పేస్‌ఎక్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.



నాపై పోటీ చేసి గెలువు: కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఉప ఎన్నికకు తాను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని ప్రకటిం చారు. ‘దానం నాగేందర్ అంటేనే ఒక బ్రాండ్’ అని ధీమా వ్యక్తం చేసిన ఆయన, ఈ ఉప ఎన్నిక తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఒక రెఫరెండంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపైనా దానం స్పంది ంచారు. ప్రజల ఓటు హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని, ఆ అధికారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈ నిరసనలకు రాహుల్ గాంధీతో పాటు ఇండీ కూటమి నేతలు, యువత మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడటంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలోనే జరగనున్న ఉప ఎన్నికలో విజయం సాధించి తీరుతామని దానం ధీమా వ్యక్తం చేశారు.

మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

గత దశాబ్ద కాలంలో మొబైల్ ఫోన్లు సాధారణ కమ్యూని కేషన్ పరికరాల స్థాయి నుంచి సుపరిపాలనను అందించే ముఖ్య మైన సాధనాలుగా రూపాంతరం చెందా యని అన్నారు. ‘మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు ఒక సాధనంగా మారింది’ అని ఆయన పేర్కొన్నారు. భారత టెలికాం ప్రస్థానంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని గుర్తుచేశారు. “2022లో ఇదే వేదికపై దేశంలో 5జీ సేవలను ప్రారంభించాం. 2023 నాటికి 5జీని దేశవ్యాప్తంగా విస్తరింపజేయడంలో ముందడుగు వేశాం. ఈ రోజు దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరింది. ప్రస్తుతం దేశంలో 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం 10 రెట్లు పెరిగింది” అని ప్రధాని వివరించారు. ఒక దశాబ్దం క్రితం దేశంలో ‘డిజిటల్ విభజన’ ఒక పెద్ద సవాలుగా ఉండేదని, కొత్త సాంకేతికత కొందరికే దక్కేదని మోదీ గుర్తుచేశారు. ఈ సమస్యను అధిగమించేందుకే ‘డిజిటల్ ఇండియా’ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొబైల్ ఫోన్‌ను కేంద్రంగా చేసుకుని డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. భారతీయులకు టెలికాం అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదని, అంతకు మించి అని ఆయన అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో భారత డిజిటల్ వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో కార్యకలాపాలు స్తంభించిపోయినప్పుడు కూడా, మన దేశంలో కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు డిజిటల్ మౌలిక సదుపాయాల వల్లే నిరంతరాయంగా పనిచేయగలిగాయని గుర్తుచేశారు. ఈ ఏడాది ఐఎంసీ థీమ్ ‘సరిహద్దులు లేని విస్తరణ’ (గ్రామ్ఘశ్రీవ ఔఱ్ఱష్ట్రశీబ్ దీశీబఅఱ్ఘతీఅవం) అని, ఇది భారత టెలికాం, డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. అక్టోబర్ 7 నుంచి 10 వరకు జరగనున్న ఈ సదస్సును టెలికమ్యూనికేషన్స్ విభాగం, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన దేశ, విదేశీ టెలికాం ఆపరేటర్లు, పరిశ్రమల అధిపతులు, నిపుణులు, స్టార్టప్ ప్రతినిధులకు ప్రధాని స్వాగతం పలికారు.

నోబెల్ నాకే ఇవ్వాలి.. కానీ నా లాంటి వాళ్లకు ఇవ్వరనుకుంటా: ట్రంప్

నోబెల్ శాంతి బహుమతి తనకే దక్కాలన్న అమెరికా అధ్యక్షుడు


ఎనిమిది వివాదాల్లో జోక్యం చేసుకున్నందుకు తనకు ఈ అవార్డు రావాలన్న ట్రంప్

అయితే నోబెల్ కమిటీ తనలాంటి వారికి బహుమతి ఇవ్వకపోవచ్చని అనుమానం

ఇరాన్‌తో యుద్ధం, ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పడంలో విఫలమైన వైనం

రేపు నోబెల్ శాంతి బహుమతి విజేతను ప్రకటించనున్న కమిటీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి నోబెల్ శాంతి బహుమతిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2026 సంవత్సరానికి గాను ప్రకటించనున్న ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం తనకే దక్కాలని, అయితే నోబెల్ కమిటీ తనలాంటి వారికి ఆ బహుమతిని ఇచ్చే అవకాశం తక్కువని ఆయన అభిప్రాయపడ్డారు. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నార్వేజియన్ నోబెల్ కమిటీ రేపు (శుక్రవారం) విజేతను ప్రకటించనున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.గత ఏడాది నుంచి తాను ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డుకు అర్హుడినని ట్రంప్ పలుమార్లు చెబుతూ వస్తున్నారు. తాను అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎనిమిది కీలక వివాదాల్లో జోక్యం చేసుకున్నానని, అందుకే ఈ బహుమతికి తాను అర్హుడినని ఆయన అన్నారు. “ఇప్పుడు ఆ సమయం వచ్చింది. గత ఏడాది వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడో తన నోబెల్ శాంతి బహుమతి పతకాన్ని నాకు బహూకరించారు. చరిత్రలో నా కన్నా ఎక్కువ అర్హులు ఎవరూ లేరని ఆమె చెప్పారు. ఇది పరోక్షంగా నాకు లభించిన గౌరవం” అని ట్రంప్ గుర్తుచేశారు.కంబోడియా, ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాల అధినేతలు తన పేరును నామినేట్ చేశారని ట్రంప్ చెప్పినప్పటికీ, దానిని ధ్రువీకరించే మార్గం లేదు. మరోవైపు తాను పరిష్కరించానని చెప్పుకుంటున్న కొన్ని వివాదాల్లో ఆయన దౌత్యపరమైన పాత్రను ఆయా దేశాలు అంగీకరించడం లేదు. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, కంబోడియా-థాయ్‌లాండ్ సరిహద్దుల్లో మళ్లీ ఘర్షణలు చెలరేగడం ఇందుకు నిదర్శనం. తాను రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని హామీ ఇచ్చినప్పటికీ, ట్రంప్ ఆ శాంతిని నెలకొల్పడంలో విఫలమయ్యారు. అలాగే, అమెరికా-ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఇరాన్‌తో ఏడు నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపాయి. నవంబర్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికలకు ముందు అమెరికాలో గ్యాస్ ధరలు పెరగడానికి ఇది కారణమైంది. కాగా, ఈ ఏడాది బహుమతి రేసులో పోప్ లియో, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు, పాలస్తీనా భూభాగాల ప్రత్యేక ప్రతినిధి వంటి వారు ముందు వరుసలో ఉన్నారు.



సీఎం అయ్యాక నన్ను స్టింగ్ ఆపరేషన్‌తో ఇరికించే ప్రయత్నం.. డీకే శివకుమార్

సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

“నన్ను ఇరికించేందుకు ప్రయత్నం చేశారు. నా వద్ద ఫొటోలు ఉన్నాయి. ఈ స్టింగ్ ఆపరేషన్ల వెనుక ఉన్న వ్యక్తి ఎవరో నాకు తెలుసు” అని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు శివకుమార్ వెల్లడించారు. తనను కలిసిన వ్యక్తులకు సంబంధించిన పత్రాలను భద్రపరిచినట్లు చెప్పారు. అయితే ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడు బయటపెట్టలేనన్నారు.“వాళ్లు ఏం మాట్లాడేందుకు వచ్చారు? ఎలా వచ్చారు? ఎవరిని కలిశారు? అన్నీ నాకు తెలుసు. దీని వెనుక ఎవరు ఉన్నారో కూడా తెలుసు” అని శివకుమార్ అన్నారు.ప్రభుత్వ అధికారులను కూడా ఇలాంటి ఉచ్చుల్లోకి లాగవచ్చని హెచ్చరించిన ఆయన.. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. తన చుట్టూ మూడు స్థాయుల్లో వ్యక్తులు ఉంటారని, కొందరిని ప్రత్యేకంగా నియమించినట్లు తనకు సమాచారం ఉందని ఆరోపించారు.తనపైనే కాకుండా మరికొందరిపైనా స్టింగ్ ఆపరేషన్లు జరుగుతున్నాయని శివకుమార్ ఆరోపించారు. వాటి వెనుక ఎవరు ఉన్నారు? వాటికి నిధులు ఎవరు సమకూరుస్తున్నారు? అన్న సమాచారం తన వద్ద ఉందని చెప్పారు. తన ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు.కాంగ్రెస్ మంత్రులను లక్ష్యంగా చేసుకుని స్టింగ్ ఆపరేషన్లు జరిగే అవకాశం ఉందని ఇటీవల కేబినెట్ సమావేశంలో శివకుమార్ హెచ్చరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శివకుమార్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి హెచ్.డీ. కుమారస్వామి ప్రశ్నలు లేవనెత్తారు.కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బీవై విజయేంద్ర కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. స్టింగ్ ఆపరేషన్లు నిర్వహించి వాటితో వ్యక్తులను బ్లాక్‌మెయిల్ చేయడం కాంగ్రెస్‌కు గతంలోనూ అలవాటేనని ఆరోపించారు. బీజేపీ నేత ఆర్. అశోక్ కూడా శివకుమార్ గతంలో ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్నందుకే ఇప్పుడు ఆందోళన చెందుతున్నారని విమర్శించారు.

ఆ నలుగురికి కచ్చితంగా

శిక్ష పడుతుంది..!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.“మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్.. ఈ నలుగురూ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు కుట్ర పన్నుతున్నారు. వారికి కచ్చితంగా శిక్ష పడుతుంది, అది మీరే చూస్తారు. ఇది మా హామీ” అని రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. “మొదటి రోజు మమ్మల్ని ఎన్నికల సంఘం కార్యాలయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. నిన్న జంతర్ మంతర్‌కు వెళ్లనివ్వలేదు. మా ఎంపీలపై దాడి చేశారు” అని ఆయన పేర్కొన్నారు.నిరసనల్లో భాగంగా విపక్ష ఎంపీలు తొలుత రాజ్‌ఘాట్ వద్ద నివాళులర్పించారు. కాగా, ఈ అంశంపై తదుపరి కార్యాచరణకు కూటమి నేతలు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో విపక్ష ఎంపీలు భేటీ కానున్నారు. ఇందుకోసం ఇప్పటికే అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఎన్నికల సంఘంపై వస్తున్న ఆరోపణల గురించి వారు రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించనున్నారు.

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై సీపీ సజ్జనార్ ఆగ్రహం..

కారణమిదే..!

మొదటిపేజీ తరువాయి

ఈ ఫొటోలో కమిషనర్ సజ్జనార్ చిత్రం కూడా ఉంది. ఇది కొద్దిసేపట్లోనే వైరల్ కావడంతో సజ్జనార్ స్పందించారు.వైరల్ అవుతున్న ఆ ఫొటో నిజమైనది కాదని, అది పూర్తిగా ఏఐతో సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్ కంటెంట్‌ను చూసి మోసపోవద్దని, వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతీదాన్ని గుడ్డిగా నమ్మవద్దని సూచించారు.ఈ ఫేక్ ఫొటోను కొందరు ఎన్టీఆర్ అభిమానులే ప్రచారంలోకి తెచ్చినట్లు గుర్తించిన సజ్జనార్.. “మీ అభిమానుల్లో కొందరు నా ఫొటోను ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్న అంశాన్ని దయచేసి గమనించండి” అంటూ జూనియర్ ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేస్తూ కోరారు. సైబర్ నేరాలు, డీప్‌ఫేక్‌లపై నిరంతరం ప్రజలను అప్రమత్తం చేసే సజ్జనార్ స్వయంగా ఇలాంటి ఫేక్ ప్రచారానికి గురికావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. ఏఐని ఆయుధంగా వాడుతూ తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

రైతులకు బేడీలా?: కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు.“ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?” అని హరీశ్ రావు నిలదీశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి



రెండవ రోజు దీక్షలో జగ్గారెడ్డి దంపతులు

సంగారెడ్డి అక్టోబర్ 8, వార్త దీపిక న్యూస్ :

రాహుల్ కి మద్దతుగా రాత్రి బహుళ్లు దీక్ష వేదికపైనే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆయన సతీమణి నిర్మల జగ్గారెడ్డి కూర్చొని నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్యమం చేస్తూ కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని జగ్గారెడ్డి అన్నారు. గురువారం రెండవ రోజు రాహుల్ గాంధీకి మద్దతుగా సంఘీభావ దీక్ష చెపట్టారు. సంఘీభావం తెలిపిన పొదెం వీరయ్య, ధర్మపురి సంజయ్, జిల్లా డిసిసి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి లు జగ్గారెడ్డికి మద్దతు పలికారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి చేపట్టిన దీక్ష రెండో రోజూ కొనసాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు, వివిధ సంఘాల నాయకులు దీక్షా శిబిరానికి తరలివచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశ ప్రజలందరూ రాహుల్ గాంధీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జగ్గారెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఏడీఏ వైద్యనాథ్‌కు ఘన సన్మానం

జహీరాబాద్, అక్టోబర్ 8, వార్త దీపిక న్యూస్ :

వ్యవసాయ శాఖ జహీరాబాద్ డివిజన్ కు నూతన ఏడీఏగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వైద్యనాథ్‌ను మండల సర్పంచ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. గురువారం ఝరాసంగం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో గినియార్ పల్లి సర్పంచ్ కమ్మరి రాజేశ్వరి గోపాల్, బొప్పన్‌పల్లి సర్పంచ్ అమృత్‌లు డాక్టర్ వైద్యనాథ్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నూతన ఏడీఏగా బాధ్యతలు చేపట్టిన రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్, నవాజ్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ రాయికోటి నర్సింలు, బాబు జిర్లపల్లి, మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, బొబ్బిలి గమ రాములు తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి--మదీనగూడ జాతీయ రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, అక్టోబర్ 8, వార్త దీపిక న్యూస్ :

సంగారెడ్డి చౌరస్తా నుంచి మదీనగూడ వరకు జరుగుతున్న జాతీయ రహదారి 65 రోడ్డు విస్తరణ పనులను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ పనుల పురోగతిపై ఆర్‌డబీ ఇంజినీర్లు, సంబంధిత కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తికావడంలో జరుగుతున్న జాప్యానికి గల కారణాలను తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రోడ్డు విస్తరణ పనుల ఆలస్యం కారణంగా ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్న సమయంలో రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాలకు తావులేకుండా తగిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేపట్టాలని ఎస్పీ సూచించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ మార్గాలు, సూచిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విజిటింగ్ లో ఎస్పీ వెంబడి జిన్నారం డీఎస్పీ ప్రభాకర్, ఇన్స్పెహూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, ఆర్‌డబీ ఇంజినీర్లు, సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రిని కలిసిన సాయిప్రణీత్ రెడ్డి

జహీరాబాద్, అక్టోబర్ 8, వార్త దీపిక న్యూస్ :



భారత రాష్ట్ర సమితి జహీరాబాద్ డివిజన్ యువ నాయకులు సాయి ప్రణీత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావును కలిశారు. బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, అరవింద్ రెడ్డి కుమారుడు సాయి ప్రణీత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కోహిర్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాయకులు మాజీ మంత్రి హరీశ్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. సాయి ప్రణీత్ రెడ్డి పుట్టినరోజు విషయాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు అభినందనలు తెలుపుతూ ఆశీర్వాదాలు తీసుకున్నారు. సాయి ప్రణీత్ రెడ్డికి మంచి ఆరోగ్యం, ఆయు ఆరారోగ్యాలు, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని హరీశ్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సాయి ప్రణీత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను గెలిపించండి

సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 08,(వార్త దీపిక న్యూస్)

స్థానిక ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను బలపరిచి గెలిపించాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ డి.వి.కృష్ణ పిలుపునిచ్చారు.టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రతి పక్ష వైసీపీ కూడా చిత్తశుద్ధితో ప్రజా సమ స్యలపై పనిచేయడం లేదని ఆయన విమ ర్శించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించి చట్టసభల్లోకి పంపితే,అధికార పార్టీని నిలదీసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని,ప్రజలు ఆ దిశగా ఆలోచించాలని సూచించారు. పెరిగిన నిత్యవసర ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, వాటిని తగ్గించడంలో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు విఫలమ య్యాయని, ప్రజల నెత్తిన భారాలు మోపడం తప్ప చేసిందేమీ లేదని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ను అడ్డుపెట్టుకుని 13 కోట్ల ఓట్లు తొల గించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10న అఖిలపక్ష ఆధ్వర్యంలో జరిగే ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.కొండపల్లి మున్సిపాలిటీలో ప్రజల కు స్వచ్ఛమైన మంచినీరు అందిం చడంలో కూటమి ప్రభుత్వం విఫల మైందని, తక్షణమే నూతన పైప్ లైన్ల ఏర్పాటును వేగవంతం చేసి ఇబ్రహీంపట్నం,కొండపల్లి ప్రజలకు బురద నీళ్లు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోతులు, కుక్కలు, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, హైవేపై వీధి లైట్లు వెలిగించే బాధ్యత మున్సిపాలిటీ తీసుకో వాలని కోరారు. అభివృద్ధికి మంజూరైన 100 కోట్ల రూపాయల నిధులను ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు పారదర్శ కంగా ఖర్చు చేయాలని, బస్సు సర్వీసుల సమస్యను తక్షణమే పరిష్క రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.సి. హెచ్. శ్రీనివాస్, ఇబ్రహీ ంపట్నం సిపిఎం మండల కార్యదర్శి వై.మహేష్, పట్టణ కమిటీ సభ్యులు ఏ.వి ఠల్ రావు, వి.ఇ.కొండలరావు, ఎస్.కె. బాషా, ఎల్.పార్వతి,ా క.బేబీ సరోజిని తదితరులు పాల్గొన్నారు.



ఎఫ్ఎంజి ఇంటర్నల్స్‌కు సమాన స్టైఫెండ్ ఇవ్వాలి

తాండూర్, అక్టోబర్ 8, వార్త దీపిక న్యూస్ :

తాండూర్ లోని ప్రభుత్వ వైద్య కళాశాల కొడంగల్ ముందు ప్లెక్సీ కార్డులతో నిరసనలు విదేశాల్లో ఎంబిబిఎస్ పూర్తి చేసి తప్పనిసరి ఎఫ్ఎంజిఈ లైసెన్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విదేశీ వైద్యం ఎఫ్ఎంజి ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిఆర్ఐ ఇంటర్న్ షిప్ చేస్తున్నారు. తమకు ఇతర ఇంట్రన్స్ లతో సమానంగా స్టయిఫండ్ చెల్లించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తాండూర్ లోనే ప్రభుత్వ వైద్య కళాశాల కొడంగల్ ముందు ప్లెక్సీ ప్లేట్ కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఎంజి ఎంట్రన్స్ లో ఓపిడి వాడుల క్యాజువాలిటీ ఎమర్జెన్సీ తదితర విభాగాల్లో ఇతర ఇంటర్నల్ తో సమానంగా సేవలందిస్తున్నామని తెలిపారు. అందువల్ల తమకు కూడా సమానమైన సైఫండ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్ఎంసీ మార్గదర్శకాలు సంబంధించిన సూచనల ప్రకారం ఐఎంజి ఇంటర్నల్స్ తో సమానంగా నెలకు రూ. 29,792లు స్థాయి ఫండ్స్ అర్హత ఉన్న కాలానికి సంబంధించిన బకాయిలతో సహా చెల్లించాలని కోరుతున్నారు,అయితే రాష్ట్రంలోనే పలువురు ఎఫ్ఎంజి ఇంటర్నల్ కు స్టైఫండ్ చెల్లింపులు జరగడం లేదని, మరికొందరు నెలకు రూ.5వేలు మాత్రమే అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై గత సెప్టెంబర్ 23న డిఎన్ఏ తెలంగాణకు వినతి పత్రంతో పాటు సంబంధిత ఆధారాలను సమర్పించినట్లు తెలిపారు.అయినప్పటికీ ఇప్పటివరకు సమస్య సంతృప్తికరమైన లిఖితపూర్వకమైన పరిష్కారం లభించలేదని వెల్లడించారు.దీంతో తమ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు అక్టోబర్ 8 నుండి ఓపి విధులకు నిలిపివేసి శాంతియుత నిరసనకు దిగుతున్నట్లు ఎఫ్ఎంజి ఇంటర్నల్ ప్రకటించారు సమస్య పరిష్కారం కాకపోతే ఈనెల14 నుంచి డిఎంఈ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన చేపడుతామని తెలిపారు.
డీఎంఈ ఆరోగ్య శాఖ తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యవ సరంగా పరిష్కరించి ఎఫ్ఎంజి ఇంటర్నల్స్ లకు భారతీయ వైద్య విద్యార్థుల ఇంటర్నల్ తో సమానంగా స్టైఫండ్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో మణిరాజు జన్మదిన వేడుకలు

మామిడికుదురు, అక్టోబర్ 8, వార్త దీపిక న్యూస్

అంబేడ్కర్ విగ్రహాల పరిరక్షణ సమితి చైర్మన్, సీనియర్ దళిత నాయకులు, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బొంతు మణిరాజు జన్మదిన వేడుకలను నగరం గ్రామంలో దళిత చైతన్య వేదిక ఘనంగా నిర్వహించింది. తొలుత బొంతు మణిరాజు ను దళిత చైతన్య వేదిక నాయకులు శాలువా, మెమోంటో, నీలి మకుటం తో ఘనంగా సత్కరించారు. దళిత చైతన్య వేదిక నాయకుల జై భీం నినాదాల మధ్య కేక్ ను కట్ చేసిన బొంతు మణిరాజు కేక్ ను అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవాధ్యక్షులు దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దళిత ఉద్యమాల్లో బొంతు మణిరాజు చురుకుగా పాల్గొనే వారన్నారు. సీనియర్ దళిత నాయకులుగా సమస్యల మీద నిరంతరం పోరాటం చేసి బొంతు మణిరాజు నేటి సమాజానికి ఎంతో అవసరమని దళిత చైతన్య వేదిక ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ, వేదిక జిల్లా అధ్యక్షులు లిఖితపూడి బుజ్జి, వేదిక రాజోలు మండల అధ్యక్షులు లిఖితపూడి బుజ్జి, గోగి మోహన్, పొన్నమాటి భాస్కర్, మార్లపూడి దొరబాబు, శ్రీనిబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





TGTEL/26/A5513 వార్త దీపిక

రూ.18 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్

జహీరాబాద్, అక్టోబర్ 8 వార్త దీపిక న్యూస్ :

మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో డ్రైనేజీ అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ గురువారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచి, మురుగునీటి సమస్యకు పరిష్కారం కల్పించే ఉద్దేశంతో ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పనకు మున్సిపల్ పాలకవర్గం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, డ్రైనేజీ పనులు పూర్తయిన అనంతరం మురుగునీరు నిల్వ ఉండకుండా సాఫీగా ప్రవహించే అవకాశం ఉంటుందని, తద్వారా రోడ్లపై మురుగునీరు చేరడం, దుర్వాసన వంటి సమస్యలు తగ్గుతాయని దోమల వ్యాప్తి కూడా తగ్గుతాయని, పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పనులను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వి.వి.హెచ్.ఎస్ సెక్రటరీ మృతి భాదకరం

తాండూర్, అక్టోబర్ 8, వార్త దీపిక న్యూస్ :

పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, గోశాల, టిఆర్సి క్లబ్ వ్యవస్థాపకులు, విజయ విద్యాలయ హై స్కూల్ సెక్రటరీ సత్యనారాయణ భూప్ అకాల మృతిపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సంతాపం తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని మరోసారి ఇచ్చారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నకు కరెంటు కష్టాలు

తాండూర్, అక్టోబర్ 8, వార్త దీపిక న్యూస్ :

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి విద్యుత్ సరఫరా అత్యవసరంగా మారిందని కరెంటు కోతలతో సాగునీరు అందక పంటలు ఎండిపోయే దుస్థితి దాపురించిందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాలాల్ మండలంలో పేర్కొంపల్లి గ్రామానికి చెందిన కృష్ణ కుమార్ అనే రైతు తన ఐదు ఎకరాల వరి సాగు దుస్థితిని వివరిస్తూ,తీవ్ర విచారణ వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిరంతరం 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేది రైతులను ప్రభుత్వం ఎంత గౌరవంగా ఆదుకుందని ఆయన గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పరిస్థితి పూర్తిగా తలకిందులైందిఅని వాపోయారు. రోజుకు కనీసం రెండు మూడు గంటలకు కూడా నిరంతరంగా కరెంటు సరఫరా రావడం లేదని గంటకొకసారి వస్తూ పోతూ తీవ్ర ఇబ్బందిని గురిచేస్తుందని రైతులు మండిపడుతున్నారు. ప్రస్తుతం వరి పంట అత్యంత కీలకమైన పొట్ట దశలో ఉందని ఈ సమయంలో తగినంత నీరు అందకపోతే పొట్ట మాడిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతుందని కృష్ణకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వస్తున్న అరకొర కరెంటుతో 5 ఎకరాల్లో ఒక ఎకరా కూడా తడి అందడం లేదని తెలిపారు చేతికి వచ్చిన పంట కళ్ళముందే ఎండిపోతుంటే ఏమి చేయాలో దిక్కుతోచక అన్నదాతలు లబో దిబో అంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సూచనలిచ్చి పంటలు ఎండిపోకుండా నిరంతర వ్యవసాయ విద్యుత్ సరఫరా చేయాలని, అన్నదాతలకు ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు.



ఏబివిపీ నూతన అధ్యక్షునికి ఘన సన్మానం

తాండూర్, అక్టోబర్ 8, వార్త దీపిక న్యూస్ :

నూతనంగా ఎన్నుకోబడ్డ ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు ఎం. జైపాల్ రెడ్డి తాండూర్ హిందూ వాహిని సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ విధంగా సన్మానించడం నాకు చాలా ఆనందదాయకంగా ఉందని హిందూ వాహిని, ఏబీవీపీలో సురుగ్గా పాల్గొంటూ అందరి సహాయ సహకారాలతో పట్టణంలో ఏబీవీపీని హిందూ వాహిని బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటూ తన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నాకు సన్మానించిన హిందూ వాహిని సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.



మహిళలల హక్కులపై న్యాయవిజ్ఞాన సదస్సు.

తణుకు అక్టోబర్ 8, వార్త దీపిక న్యూస్

తణుకు కోర్టు భవనాల సముదాయంలో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, నాలుగవ అదనపు జిల్లా జడ్జి సుంకర శ్రీదేవి ఆదేశాల మేరకు గురువారం సీనియర్ సివిల్ జడ్జి ఖ కృష్ణ సత్య లత ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్, మహిళా పారా లీగల్ వాలంటీర్ల కు వరకట్న వ్యతిరేకం, మహిళా హక్కులు గురించి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. చట్టాలపై అవగాహన మహిళలకు చట్టపరంగా ఉన్న హక్కులు గురించి తెలియ చేయడం, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, దుర్వినియోగం చేసుకోకూడదని వివరించారు. ఆడ మగ అనే తారతమ్యం చూపించకూడదని, చదువు విషయం లో సమానంగా చూడాలనే విధానాలను తెలిపారు. మహిళలు పనిచేసే చోట ఇబ్బందులు ఎదురైనప్పుడు వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అనే విషయాలను తెలియజేశారు మహిళలు కు సమస్యలు ఉంటే మండల న్యాయ సేవల సంస్థ ద్వారా ఉచిత న్యాయం, ఉచిత న్యాయ సలహా పొందవచ్చని ఆడవారు హక్కులతో పాటు బాధ్యతలు కూడా తెలుసుకోవాలన్నారు ఈ సదస్సులో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి + స్వర్ణ, రెండవ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఖ కృష్ణ వేణి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ×ణూ కిరణ్మయి, మహిళా న్యాయవాదులు , అంగన్వాడీ టీచర్స్, పారా లీగల్ వాలంటీర్ లు, శ్రీ కౌర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు శివకోటి హైస్కూల్ విద్యార్థులు

రాజోలు, అక్టోబర్ 8 వార్త దీపిక న్యూస్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా కాకినాడ లో నిర్వహించిన జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీ లలో శివకోటి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నుండి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యా ర్థులు అండర్-17 కేటగిరి నుండి మ ట్టపర్తి బాలవంశీ , గొల్లమందల దుర్గా వినయ్ , దొంగ మణికుమార్ , అండర్-14 కేటగిరి నుండి అప్పారి ఓం సాయి చరణ్ అర్హత సాధించారాని గురువారం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నైనాల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు నైనాల శ్రీనివాస్ మాట్లాడుతూ అక్టోబర్ నెలలో పల్నాడు జిల్లా లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ హైస్కూల్ విద్యార్థులు పాల్గొంటారని తెలియచేసారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పీఎంసీ చైర్మన్ తోలేటి లక్ష్మి , వైస్ చైర్మన్ కోన విజయరత్నం, మాజీ సర్పంచ్ నక్కా రామారావు, వ్యాయమ ఉపాధ్యాయులు చొప్పల చంద్రశేఖర్ తో పాటుగా ఉపాధ్యా యులు గ్రామపెద్దలు అభినందించారు.



హెల్త్ కార్డుల కోసం జర్నలిస్టుల వినూత్న నిరసన

తాండూర్, అక్టోబర్ 8, వార్త దీపిక న్యూస్ :

తాండూర్ జర్నలిస్టుల సంక్షేమం ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం టీ యు డబ్ల్యూ హెచ్ 143 ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ర్యాలీని నిర్వహించారు. పోస్ట్ కార్డులను చేతబట్టి తమ డిమాండ్ లను నెరవేర్చాలని తమ ఆరోగ్య భద్రత విషయం ఎంతో ముఖ్యమని హెల్త్ కార్డుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,జర్నలిస్టులకు మెరుగైన వైద్యం అందించాలని వారు కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి సమస్యలను ప్రభుత్వము తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



బలుసుతిప్పలో గుట్టుగా స్క్రాప్ ఐరన్ అక్రమ తరలింపు!

కాట్రేనికోన, అక్టోబర్ 08, వార్త దీపిక న్యూస్

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం బలుసుతిప్ప సమీపంలో గతంలో ఓఎన్‌జీసీ పైప్‌లైన్ డ్రెడ్జింగ్ పనులు పూర్తిచేసుకుని వెళ్ళిన ఓ ప్రైవేటు సంస్థకు చెందిన కోట్లాది రూపాయల విలువైన యంత్ర పరికరాలు, ఇనుప సామగ్రిని కొంతమంది అక్రమార్కులు గ్యాస్ వెల్డింగ్ యంత్రాలతో ముక్కలుగా కోసి, పడవల ద్వారా ఒడ్డుకు చేర్చి గుట్టుచప్పుడు కాకుండా బయట వ్యక్తులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. గత కొన్ని నెలలుగా నిరాటంకంగా సాగుతున్న ఈ వ్యవహారంలో పలువురు స్థానిక ముఠా సభ్యులతో పాటు బయటి వ్యక్తుల ప్రమేయం కూడా ఉన్నట్లు సమాచారం అందుతుండగా, ఇప్పటికే బలుసుతిప్పలోని ఓ నిర్దేశిత ప్రాంతంలో పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన ఇనుప భాగాలు ఈ అక్రమ దందాకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల దొంగతనమే కాకుండా, కొద్దిమంది స్వార్థపరుల అక్రమ సంపాదన ఆశ వల్ల మొత్తం గ్రామానికి చెడ్డపేరు రావడమే కాక, భవిష్యత్తులో ఇక్కడ పనులు చేపట్టే కంపెనీలతో గ్రామ సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున, ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ మరియు పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి, ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు సూత్రధారులను కఠినంగా శిక్షించాలని, అలాగే ఇనుప సామగ్రిని స్వాధీనం చేసుకుని గ్రామానికి తలవంపులు తెస్తున్న ఈ అక్రమ తరలింపునకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని బలుసుతిప్ప గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు..

పల్లె పండుగ 3.0 లో సి సి రోడ్ నిర్మాణం పనులకు శంకుస్థాపనలు

-ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చొరవతో గ్రామాల అభివృద్ధి

మండల పరిధిలో రూ 46 లక్షలతో సి సి రోడ్ పనులకు

శంకుస్థాపనలు చేపట్టిన మేడిశెట్టి బాబి.

ఏలేశ్వరం, అక్టోబర్ 08, (వార్త దీపిక న్యూస్)

కాకినాడజిల్లా ఏలేశ్వరం మండలంలో పల్లె పండుగ 3.0 లో భాగంగా సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపనలు చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చొరవతో ఏలేశ్వరం మండల పరిధిలో లింగంపర్తి, తిరుమాలి, సిరిపురం, పేరవరం, గ్రామాలలో 46 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు స్థానిక నాయకులతో కలిసి నియోజకవర్గ జనసేన నేత రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి, శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగామేడిశెట్టి బాబీ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 3.5 కోట్ల రూపాయలను జనసేన పార్టీ తరపున అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులను విడుదల చేయించిన వరుపుల సత్య ప్రభకు జనసేన పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో, స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ దిశగా పనిచేస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వ రం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు, లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, జ్యోతుల పెదబాబు, ఎంపీడీవో రామరాజు వర్మ, మండల పార్టీ కార్యదర్శ గంగిరెడ్ల మణి కంఠ, పలివెల వెంకటేష్, మాగాపు వీరబా బు, అచ్చే వీరబాబు, కొల్లా శ్రీనివాస్, దొడ్డి శ్రీనివాస్, పలువురు కూటమి పార్టీ కార్యకర్తలు జనసేన వీర మహిళలు, ఆ యా గ్రామాల అధికారులు పాల్గొన్నారు.

